


# చాదస్తపు మొగుడు

అట్లూ సావిత్రిరావ్

"ఆ బియ్యం మనం తినరాదు ... దేవుడికి పెట్టరాదు." కబుర్లలో పడ్డారు. కుక్క ఇంట్లోకి వచ్చినట్టు అయినా తెలియకుండా వున్నారు.

"ఏమిటండీ. నామీద రుసరుసలాడుతారేం? కుక్క వస్తుందని డబ్బాలో బియ్యం ముడుతుందని కల గన్నానా ఏమిటి? అయినా మీకంతా చాదస్తమే! అన్నీ పారవెయ్యడమెందుకండీ. ఆ పై బియ్యం తీసి ఏ ముష్టి వెయ్యడానికో మన చాకలి వాళ్ళకో యిచ్చుకుంటే సరికాదూ....?"

"అడుగున ఉన్నది మాత్రం పనికి వస్తాయనుకున్నావటే! ఓసి తెలివితక్కువదానా, నీతో కాపురం ఎలా చేస్తున్నానే నేను! అంచులో ఒక్క గింజకూడా వాడరాదు. అవి పూర్తిగా మైలపడిపోయాయి, ఒరేయ్, రాంజీ ఇలా రా... ఆ బియ్యం గదిలోంచి తీసెయ్యండి."

"నాన్నా ...మరీ అంత చాదస్తం అయితే ఈ రోజుల్లో బ్రతకడం కష్టం! కాసిన్ని బియ్యపు గింజలు దొరక్క "అన్నమో రామచంద్రా"-అని కడుపు పట్టుకుని ఏడ్చేవాళ్ళు ఏడుస్తుంటే ...కుక్క ముట్టిందని ఆ బియ్యం అన్నీ కాలవలో పోసెయ్యమంటారా?"

"వెధవా....నాకు చెప్పేవాడివి అయ్యావుట్రా? మీ ఇద్దరూ ఏకమయి ఆచార వ్యవహారాలు అన్నిమంట గలిపేస్తున్నారు.

# నగరంలో

వెన్నెలకు
తరుగులేదు
నగరంలో !

ధరలకు
సిగ్గులేదు
నగరంలో !

రాత్రులకు
నిద్ర లేదు
నగరంలో !

రోడ్లకు
పాతివ్రత్యంలేదు
నగరంలో !

వేగానికి
చక్రాలు లేవు
నగరంలో !

మోహానికి
మొహంలేదు
నగరంలో !

మోసానికి
శరీరం లేదు
నగరంలో !

ధనానికి
వెన్నెముక లేదు
నగరంలో !

**మిరియాల రామకృష్ణ**

తాత ముత్తాతల తరాలు నుంచీ మన వంశంలో నావరకూ కూడా ఎన్నో యజ్ఞ యాగాదులు .. దేవుడి ప్రతిష్ఠాపనలు .... దేవుడి కళ్యాణాలు.... లక్ష దళపూజలు.... జరిపించాం!

"ఇవన్నీ మీకేంతెలుసు? ఆ ఫలమంతా ఈ ఒక్క తప్పుతో హరించి పోదూ .... మీవి మిడి మిడి జ్ఞానాలు! ఏం చెప్పినా అర్థంకావు .... చాదస్తమని ఎత్తిపొడుస్తారు! ఏమయినా సరే ... ఈ బియ్యం ఒక్క క్షణంకూడా ఇంట్లో ఉండడానికి వీల్లేదు!"

"నాన్నా.... మార్కెట్ లో బెల్లం ముక్కలు నాకుతున్నాయ్.... మధ్యనుంచి పందులు దొర్లుతున్నాయ్! అవి కొట్లోకి మనం వెళ్ళి కొనుక్కు రావడంలేదూ? ఆ బెల్లమే మనం దేవుడికి నైవేద్యం పెడుతున్నాం....! తెలుసా... ?"

"వెధవా....! ఇవాళ నీకు ఏం వచ్చిందిరా .. అలా పేట్రేగిపోతున్నావ్?"

"..... .... ..."

"పోనీ, పనివాళ్లెవరికయినా అమ్మేసుకుందామండీ. తక్కువచేసి ఇస్తామంటే కళ్ళకద్దుకుని పట్టుకుపోతారు. మీరు అలా ఊరుకుని చూస్తుండండి .... నేను అంతా ఏర్పాటు చేస్తాను!"

"సరే, అవి ఇంట్లో లేకుండా ఏదో చెయ్....? ఇదుగో, ఈసంచీ తీసుకో...."

"ఏం కూరలు తెచ్చారు?"

"కూరలు ఏవీ బాగులేవ్... ఊర్లో కలరా వచ్చిందట! కూరల మీద మందునీళ్ళు పోయించేశాట్ట, శానిటరీ ఇన్స్పెక్టరు. కూరగాయలు మందువాసన వేస్తున్నాయ్! అందుకని ఏవీ తేలేదు .."

'అయితే ఉత్తసంచీతో తిరిగొచ్చారా? ఈ రోజు కూర మాటేవిటి....?'

"వస్తూంటే దారిలో పేరయ్య కనిపించి చేమదుంపలు ఇచ్చాడు. మందు వాసన అదీ వెయ్యకుండా శుభ్రంగానే ఉన్నాయ్!"

".... ... ...."

"బాగా ఉడకబెట్టి శుభ్రంగా పై తొక్క

గిచి, ముక్కలు ముక్కలుగా తరుగు.... ఎక్కువ నూనెలో బాగా వేయించి కారప్పొడి ఉప్పు తగిలించు ... అబ్బ! భలేరుచి.. చేమదుంపల వేపుడు తిని చాలా రోజులయింది!"

"ఊఁ ..."

* * *

"మీ చాదస్తం కాస్త తగ్గించుకోవాలి."

"ఛ ...! నీకా, నాకా చాదస్తం!"

"అదుగో అప్పుడే రుసరుస! అందుకే అన్నారు చాదస్తం మొగుడు చెబితే వినడు .... కొడితే ఏడుస్తాట్ట!"

"నేను చాదస్తం మొగుణ్ణా?"

"కాదని ఎవర్నయినా చెప్పమనండి!"

"నోరు కాస్త అదుపులో పెట్టుకోవే! ఎంత రెండో పెళ్ళానివైనా ...."


# అఖిల భారత పాప్యులారిటీ పోటీ

42 మొత్తముగల నమూనా. ఎంట్రీ ఫీజు లేదు - మీరు బహుమతి గెలుపొందగలరు.

| | | | |
|---|---|---|---|
| 9 | 14 | 7 | 12 |
| 18 | 3 | 16 | 5 |
| 11 | 10 | 13 | 8 |
| 4 | 15 | 6 | 17 |

మొదటి బహుమతి: ఒక వెస్పా స్కూటర్ లేక ఆల్విన్ రిఫ్రిజిరేటరు. లేక రు. 3000/లకు విలువ కలిగిన 200 చ.గ. ప్లాటు

రెండవ బహుమతి ఒక టేపు రికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా. లేక రు. 1500/ విలువ కలిగిన 100 చ.గ. ప్లాటు.

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

మూడవ బహుమతి: 200 యాషికా జపాను మోడల్ పోర్టబుల్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టరు ధర: రు. 270/-లో సగం ధర. ప్రతి కుటుంబమునకు బహుమతి.

మీరు చెయ్యవలసినది:

4 (నాలుగు) మంచి 19 (పందొమ్మిది) వరకుగల అంకెలను పై ఖాళీ గడులలో నిలువుగా. అడ్డముగా. అయి మూలగా ఎటు కూడినా మొత్తం 46 నలభై ఆరు వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించి పూరించవలయును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 22-5-74 ఫలితం తేదీ : 26-5-74

పోటీకి నిబంధనలు : (1) ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయంలో ఇది ఒక ముఖ్యమైన షరతు. (2) ఎంట్రీల యొక్క సక్రమమును అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో పరిపోల్చి నిశ్చితంగా చూడబడును. (3) మొదటి బహుమతి: (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (4) రెండవ బహుమతి (1) - మూడు అడ్డగడులు సమానంగా వున్నదానికి ఇవ్వబడును. (5) మూడవ బహుమతి : (200) మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (6) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజీ. ప్యాకింగ్. లైసెన్సు ఫీజు చెల్లించవలసిందిగా పోస్టు ద్వారా తెలియపర్చబడును. (7) ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి. (8) ఏ విజేతకు నగదు బహుమతి ఇవ్వబడదు. 9) కటింగ్ లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగార్థం ఉంచుకోండి. (10) ఈ పోటీకి ఎంట్రీఫీజు లేదు. అయితే మూడు నాలుగు షరతులకు లోబడి మొదటి. రెండవ బహుమతులు ఇవ్వబడును.

**MAYUR AGENCY (AJW-46) ALIGARH-19**

"లేకపోతే ఏమిటండీ. మరీనూ? వయస్సు పెరిగిన కొద్దీ మీ చాదస్తపు జాడ్యం కూడా మరీ ఎక్కువవుతూంది. ఊళ్లో కలరా వస్తుందని మంచినీటిలో మందు కలిపితే. మీకు సహించదంటున్నారు. ఆ నీళ్ళే అందరూ తాగడం లేదూ?"

"తాగితే తాగనీ......నాకు మాత్రం సహించదంటున్నాను. వాటికన్నా మన నూతిలో ఉప్పునీళ్ళుతీసి వడకడితే నయం! కళ్ళు మూసుకుని తాగేయొచ్చు...."

"మీ ఇష్టం .... ఎవరు చెప్పగలరు మీకు? మీరు ఏదో అన్నారట? రాంజీ బాధపడుతున్నాడు."

"వాడికి లేకపోతే నీకయినా జ్ఞానం ఉండక్కర్లా? ఇతర కులాలవాళ్ని తీసుకు వచ్చి మంచాల మీద కూర్చోబెట్టాడు. మన గ్లాసులతో వాళ్ళకి కాఫీలిచ్చాడు. మన మడికీ-తడికీ ఆ మంచం, గ్లాసులూ పనికి వస్తాయా? చాకలి వస్తే ఆ మంచం పట్టి వేసేయ్....

ఉతికి తెచ్చిన తరువాత ఎండలో వడేసి కాసిన్ని నీళ్ళు జల్లి శుద్ధి చేసుకున్నాక గాని పనికిరాదు."

"అది సరేలెండి. వాళ్ళు వెళ్ళిపోయాక మనం ఎంత ఆచారం పడినాగాని వాళ్లు బాధపడరు! కాని స్నేహితుల ఎదుట్నే రాంజీని తిట్టిపోసి- ఎవరు తాగిన గ్లాసులు వాళ్ళచేత కడిగించి. నేలమీద బోర్లించమన్నారట! వాళ్ళు ముఖాలు చిన్నబుచ్చుకుని వెళ్ళిపోయారని రాంజీ బాధపడుతున్నాడు."

"బాధపడనీ.... ....బాధపడుతున్నాడని ముద్దుచేస్తే మరీ ముక్కుపట్టుకుంటున్నాడు. ఎంత స్నేహితులయితే మాత్రం వాళ్ళు తాగిన గ్లాసులు మనం కడుక్కుంటామా?"

"స్నేహం దగ్గర అలాంటి చిన్నచిన్న పట్టింపులు ఉంటాయటండీ!"

"అయితే వాడికి స్నేహితులమీద అంత అభిమానముంటే డబ్బు లిస్తాను గాజు గ్లాసులు కొనుక్కోమను."

"సరిలెండి.....మీకు కూర వండేశాక మొదటాట సినిమాకి వెడతాం...."

"భేష్...భలే కుదిరింది ఇద్దరికీ"

"మీకూ నాకూ ఎలాగో కుదిరింది. అయినదానికీ కానిదానికీ మీ చాదస్తం ఒలకబోస్తుంటారు. ఎవర్నుద్ధరించడానికని!"

"సరేలేవే. రాచి రంపాన పెట్టేస్తున్నావ్. నీ గారాబాల పుత్రుడూ, నువ్వూ కలసి సినిమాకి వెళ్లాలిగామోలు!"

"ఏం, మేమిద్దరం వెడుతూంటే మీ కళ్లు కుట్టుకున్నాయా? ఇంతకీ మిమ్మల్నని ఏం లాభం?........మా వాళ్లు నాకీ చాదస్తం మొగుణ్ని మెడక్కట్టారు! నాతో ఓ సినిమాకి రారు. సరదాగా మర్రే విషయాలూ మాట్లాడరు. అంతా పాత ఒరవడి....పాత పురాణాలు! పోనీ, ఆ చేదుదుంపలు వేపుడు ఎలాగో వండి పడేద్దామంటే దానికో ప్రత్యేకత, ఆరగింపు. నైవేద్యం ...... మడీ-తడీ! ఛ..అంత చాదస్తం ఈ కాలంలో తగదు మీకు!"

"ఓసి.... మరీ బరితెగించి పోతున్నావే! నోటికి ఎంతొస్తే అంతే; నీ వ్యవహారం నాకేం నచ్చలేదు."

"అంత నచ్చం దాన్ని ఎందుక్కట్టుకున్నారు?"

"బుద్ధి గడ్డితిని. ఏదో ఇంత ఉడకేసి పడేస్తావని. నీ ద్వారా వంశం నిలబెట్టుకుందామని, మడికీ తడికీ ఆసటగా ఉంటావనీ కట్టుకున్నాను. నువ్వింత కొరకరాని కొయ్యవవుతావనుకో లేదే...."

"ఏం మీ వంశం నిలబెట్ట లేదా? మడిగా వండటం లేదా? ఉడకేసి పెట్టక పస్తులు పడుకోబెడుతున్నానా? మొత్తం దాన్నని...."

"ఉడకేసి పెట్టడమంటే ఇదేనా....? దగుల్బాజీ కబుర్లూ నువ్వూను. నాకు చాదస్తమా? ఇంకా రేడియో కొనివ్వలే? వాణ్ని కాలేజీలో చేర్పించలే? కరంటో కరంటో అంటే ఆ దీపాలు వేయించలేదూ? ఇంకా

మీ షోకులకి కర్టెన్లు, టేబిలు క్లాతులు, ఫ్లాస్కులు తెప్పించవే.... అయినా ఆ ఫ్లాస్కు దేనికే? కుంపటుండగా స్టౌవ్ కొన్నావ్.... మరీ దుబారా మనిషివై పోతున్నావ్?"

"నేనా మీరా దుబారా? అయిన దానికీ, కాని దానికీ మీ చాదస్తాలతో ఎంత డబ్బు పాడుచేస్తున్నారో తెలుస్తోందా మీకు?"

"భాగ్యమా? బంగారమా? సరే, నీ గొడవంతా సినిమా గురించేగా... వెళ్ళండి నేను వద్దంటేకదా...."

* * *

"మేం సినిమాకి వెడుతున్నాం.... తలుపు వేసుకోండి"

"ఆ....ఆఁ .... వెళ్ళండి. సినిమాలో చిరుతిళ్ళు తినకండి. తగలకుండా కూచోండి. ఆ టీలవీ త్రాగకండి. విడవగానే రిక్షాలో వచ్చెయ్యండి. ఇదుగో పది రూపాయలు .... మిగిలింది లెక్క చెప్పండి! రాంజీ! పాటల పుస్తకం అదీ కొనకు. చిరుతిళ్ళు తినకు ....అరటి పళ్ళు కొనుక్కో! రాంజీ, జాగ్రత్త! నగలవీ వున్నాయ్. హాల్లో ఉక్కగా ఉంటుందేమో విసనకర్రలు పట్టుకుపోండి! రెండో ఆటకి వెళ్ళకండి...నిద్రపాడు. రాంజీ, జోగులూ జాగ్రత్త! రాంజీ! అమ్మ చెయ్యి పట్టుకో....జోగులూ! వాడు సిగరెట్లవీ కాల్చకుండా చూడు. అక్కడి నీళ్లు త్రాగకండి....మరచెంబుతో మంచి నీళ్ళు పట్టుకుపోండి! తలుపు తట్టండి తీస్తాను. మీరొచ్చేదాకా ఇక్కడే పడుకుంటాను."

"నడవరా. రాంజీ! అలా చూస్తావేం? ఆయనచాదస్తం నీకు కొత్తా....?" ★

